రైతుల సంక్షేమానికి సర్కార్ కృషి

కులకచర్ల పీఏసీఎస్ సమావేశంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పీఏసీఎస్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, సెప్టెంబర్ 28 : రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ మినీ ఫంక్షన్‌హాల్‌లో పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అధ్యక్షతన నిర్వ హించిన పీఏసీఎస్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా వివిధ రకాల లావాదేవీలు జరిపి సంఘం అభివృద్ధికి రైతులు, సిబ్బంది కృషిచేయాలన్నా రు. సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలు అందించాలని సూచించారు. సిబ్బంది, డైరె క్టర్లు సమష్టి కృషితో కులకచర్ల పీఏసీఎస్‌ను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ కులకచర్ల ప్రాథమిక సహకార సంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలతో పాటు వ్యాపార, గోల్డ్‌రుణాలను కూడా అందిస్తు న్నామని తెలిపారు. కులకచర్ల పీఏ సీఎస్ నుంచి 12 కోట్ల వరకు రుణమాఫీ వచ్చిందన్నారు. సహకార సంఘం నుండి తీసుకున్న రుణాలను సక్రమంగా వసూలు చేయాలని, తిరిగి రుణాలు అందజేయాలని సూచించారు. కార్యక్ర మంలో కులకచర్ల పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, మాజీ ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, అంజి లయ్యగౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, పీఏసీఎస్ డైరె క్టర్లు, నర్సింహులు, కొండయ్య, మాజీ ఎంపీటీసీ ఆనందం, పీఏసీఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు

హామీలను అమలు చేస్తున్నాం

దోమ: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దిర్సంపల్లి గ్రామంలో మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ మంజూరైన 7110 మంది లబ్ధిదారు లకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 61 సంవ త్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇచ్చే విషయాన్ని ప్రభు త్వం దృష్టికి తీసు కెళ్లాలని మండల వీఆర్ఏలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, నాయకుడు రాఘవేందర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, ఎంపీడీవో మహేశ్‌బాబు, తహసీల్దార్ పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం

మున్సిపల్ సమావేశంలో అభివృద్ధిపై చర్చిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు

కొడంగల్, సెప్టెంబర్ 28: మున్సిపల్ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని చైర్మన్ జగ దీశ్వర్‌రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వార్డు సభ్యులు పలు అభివృద్ధి పనులకు గాను తీర్మా నాలు చేశారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులు వాటి పురోగతితో పాటు వార్డుల్లో నెలకొన్న సమస్యలు వాటికి తీసుకోవాల్సిన చర్యలపై కౌన్సిలర్లతో చైర్మన్ చర్చించారు. అభివృద్ధి చేస్తా మనే నమ్మకంతో ప్రజలు ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రజాసంక్షే మానికి అనుగుణంగా పని చేద్దామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కొడంగల్ పురపాలక సంఘాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుదామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, కమిషనర్ బలరాంనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

జీవో 25ను రద్దు చేయాలి: టీఎస్‌యూటీఎఫ్

తహసీల్దార్ ఆనంద్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

పరిగి, సెప్టెంబర్ 28: అసమంజసమైన రేషనలైజేషన్ ఉత్తర్వులు 25ను వెంటనే రద్దు చేయా లని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు శని వారం పరిగి తహసీల్దార్ ఆనంద్‌రావుకు టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవో బాధితులకు న్యాయం చేయా ల్సిందిగా పేర్కొన్నారు. అసంబద్ధ జీవో 25 వల్ల ప్రాథమిక విద్య కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి పాఠశాలలోనూ కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలన్నారు. ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పతి 1: 20గా నిర్ణయిం చాలని, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మీడియం వారీగా లెక్కించాలని అన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటుతో పలు పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారి మూసి వేత కు దారితీస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశా ధికారి మొయిజ్‌ఖాన్, నాయకులు కె.వెంకటయ్య, పరిగి మండల శాఖ అధ్యక్షుడు దశరథం, ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు బుచ్చయ్య, యూసుఫ్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్

వికారాబాద్, సెప్టెంబర్ 28 : వికారాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా అను నిత్యం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, పర్యావరణ ఇంజినీర్ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ఎస్ఐ ఏసు పాల్గొన్నారు

పేదల కోసమే సంక్షేమ పథకాలు

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 28 : పేద ప్రజల కోసమే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో 41 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కు లను ఆయన కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పద్మావతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, పార్టీ నాయకులు వెంకట్రాములుగౌడ్, రాంచంద్రారెడ్డి, రాజేశ్‌రెడ్డి, నర్సింహులునాయుడు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ

కొడంగల్, సెప్టెంబర్ 28: విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచే దిశగా స్థానిక డిగ్రీ కళాశాలలో ఐదు రోజుల పాటు శిక్షణా తరగతులను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రఫియాఖానమ్ తెలిపారు. ఉమెన్ అండ్ ఏవన్ కార్యక్రమం ద్వారా కళాశాలలో 105 మంది విద్యార్థులకు ఎక్స్‌ఎల్, బీఐ, డాటా మోడలింగ్, డేటా విజవలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

వికారాబాద్, సెప్టెంబర్ 28:వికారాబాద్ పరిసర ప్రాం తంలో గంజాయి అమ్ముతున్న వ్యక్తి పట్టుకున్నట్లు జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ రాఘవీణ తెలిపారు. జిల్లా మద్య నిషేధ, ఆబ్కారీ అధికారి విజయభాస్కర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెం డెంట్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం వికారాబాద్ పట్ట ణం లో రైల్వే హాస్పిటల్ పరిసర ప్రాంతంలో గంజాయి అమ్ము తున్నట్లు విశ్వసనీయమైన సమా చారం వచ్చింద న్నారు. జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ , ఎక్సైజ్ స్టేషన్ వికారా బాద్ బృందాలు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎండి వాజిద్, కర్ణాటక రాష్ట్రం వ్యక్తి దగ్గర సోదా లు నిర్వహించగా 176 గ్రాముల ఎండు గంజాయి లభించిందన్నారు.నిందితుడిని అరెస్టు చేసి రి మాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైలు ప్రేమ్‌కుమార్ రెడ్డి , శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంతు, శివ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

వయో వృద్ధులను గౌరవించాలి

ఐసీడీఎస్ పరిగి ప్రాజెక్టు అధికారిణి మెహరున్నీసా

పరిగి, సెప్టెంబర్ 28 : వయో వృద్ధులను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఐసీడీఎస్ పరిగి ప్రాజెక్టు అధికారిణి మెహ రున్నీసా పేర్కొన్నారు. శనివారం పరిగిలో మహిళా, శిశు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, వయో వృద్ధుల పోషణ, సంక్షేమ నియమా వళి 2011, సవరణ నియమావళి 2022 చట్టంపై అవగాహన సదస్సు నిర్వహం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచి మానవతా విలు వలు నేర్పాలని సూచించారు. అంతర్జా తీయ వయో వృద్ధుల వారోత్సవాలలో భాగంగా సదస్సులు నిర్వహించడం జరు గుతుందని చెప్పారు. చట్టాలపై వయో వృద్ధులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ ఎంప్లా యీస్ తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గం..రాజమార్గం..

కొడంగల్: లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తి శ్రీరామ్

పరిగి: లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప

కొడంగల్, సెప్టెంబర్ 28: క్షణికావేశంలో జరిగిన ఘటనలపై కేసులు పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా, మానసికంగా నష్ట పోయే దానికంటే రాజీ కుదుర్చుకొని హాయిగా జీవనం సాగించవచ్చని న్యాయమూర్తి శ్రీరామ్ తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో మెగా లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కక్షిదారులకు లోక్‌అదాలత్‌తో కలిగే లాభాలపై వివరించారు. లోక్ అదాలత్‌తో పరి ష్కరించిన కేసులు మరే ఇతర కోర్టులో అప్పీలుకు ఆస్కారం లేదని, కాబట్టి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని నిశ్చింత జీవనాన్ని గడపాలని తెలిపారు. అనంతరం నిర్వహించిన లోక్‌అ దాలత్‌లో కక్షదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యకు అనుగు ణంగా కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు బస్వరాజ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

128 కేసులు పరిష్కారం

పరిగి: పరిగిలోని కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప అధ్యక్షతన శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 128 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో భాగంగా క్రిమినల్ 21, డ్రంకన్ డ్రైవ్ 93, సివిల్ 5, ఎక్సైజ్ 5, పీఎల్‌సీ 4 కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్‌యాదవ్, ప్రధానకార్యదర్శి భక్తకుమార్, ఎఎపి గోపాల్, పి.శ్రీనివాస్‌రెడ్డి, జయ లక్ష్మి, న్యాయవాదులు పాల్గొన్నారు

ఘనంగా గుర్రం జాషువా జయంతి ..

యాలాల, సెప్టెంబర్ 28: సంఘసంస్కర్త, ప్రసిద్ధ కవి గుర్రం జాషువా 129 జయంతి వేడు కల్లో భాగంగా శనివారం యాలాల మండల కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి ..

కొడంగల్, సెప్టెంబర్ 28 : రెవల్యూషనరీ విద్యార్థి సంఘం (ఆర్ఎస్‌యూ) ఆధ్వర్యంలో శని వారం స్థానిక అంబేద్కర్ కూడలిలో భగత్‌సింగ్ జయంతి వేడుక నిర్వహించారు. ఆర్ఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు, ఆర్ఎస్‌యూ మహిళా సభ్యులు పాల్గొని భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ఘటించారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ సభ్యులు బందెప్ప, భీమేశ్, ఆంజనేయులు, రవి, మహేశ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో మంచినీటి సమస్య పరిష్కరించాలి

పరిగి, సెప్టెంబర్ 28: పరిగి పట్టణం తుంకులగడ్డలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి విన్నవించారు. శనివారం పరిగిలో ఎమ్మెల్యేను కలిసిన అధ్యా పక బృందం మంచినీటి సమస్యతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొ న్నారు. అలాగే ప్రహరీ లేకపోవడం వల్ల కళాశాల ఆవరణలో పందులు స్వైర విహారం చేస్తున్నా యని తెలిపారు. సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరగా వెంటనే బోరు వేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. అలాగే ప్రహరీ నిర్మాణం చేయిస్తామని చెప్పారని తెలిపారు.

రైతుల అభివృద్ధికి కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్

తాండూరు రూరల్, సెప్టెంబర్ 28 : రైతు సంక్షేమం కోసం శ్రీ నందీశ్వర రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులందరూ కృషి చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీం దర్‌గౌడ్ అన్నారు. శనివారం తాండూరు మండలం, ఐనెలిల రైతు వేదికలో శ్రీ నందీశ్వర రైతు ఉత్పత్తిదారుల సంస్థ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకలవ్య ఫౌండేషన్ సహకారంతో మండలంలో 420 మంది సభ్యులు సమూహంగా ఏర్పడి, ఎప్పటి కప్పుడూ రైతు సమస్యలపై చర్చించడం హర్షణీయమన్నారు. భూసారాన్ని బట్టి రైతులు ఏరకమైన పంట సాగు చేస్తే, లాభాలు వస్తాయనే కోణంలో ఆలోచించాలని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చేలా సంఘం సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఏడీఏ రుద్రమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా రైతులకు సహాయం చేసేందుకు ముందుం టామని తెలిపారు. ఈ సమావేశంలో ఏకలవ్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, మం డల వ్యవసాయాధికారి కొమరయ్య, శ్రీ నందీశ్వర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నారా యణరెడ్డి, డైరెక్టర్లు ప్రవీణ్‌రెడ్డి, విజయ్‌కుమార్, గోపాల్, మాధవరెడ్డి, నారాయణరెడ్డి, సీఈవో శివకుమార్, చంద్రకాంత్‌రెడ్డి, రాములు తదితరులు ఉన్నారు.

ఓటరు జాబితా సవరణను సద్వినియోగం చేసుకోవాలి

ఓటు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేస్తున్న తహసీల్దార్

కొడంగల్, సెప్టెంబర్ 28: ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఓటు హక్కును పొందాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకే 18 సంవత్సరాలు నిండిన వారందరూ, 01 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులుగా పేర్కొ న్నారు. అర్హత తేదీ నాటికి 17 సంవత్సరాలు నిండినట్టైతే ఓటరుగా నమోదుకు ముందస్తుగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. నవంబర్ 9, 10 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటు కానుందని, అన్ని పోలింగ్ బూత్‌లలో బీఎల్‌వోలు అందుబాటులో ఉండి దరఖా స్తును స్వీకరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఓటరు జాబితాలో అభ్యంతరాలు, సవ రణలు, మార్పులు, చేలు తదితర వాటిని సరిచేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డీటీ అనితతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను రద్దు చేయాలి

బంట్వారం, సెప్టెంబర్ 28 : ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయా లని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, సుదర్శన్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని బొపునారం, తొరుమామిడి, బస్వపూర్, బంట్వారం, సల్బ త్తాపూర్ తదితర పలు పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అసంబంధంగా ఉన్నా యన్నారు. దీన్ని చూస్తే పాఠశాలలను బలోపేతం చేసేవిగా కాకుండా నిర్వీర్యం చేసేలా ఉన్నా యన్నారు. 2015 రేషనలైజేషన్ ఉత్తర్వుల ప్రకారమే బదిలీల ప్రక్రియ చేయాలన్నారు.

రూరల్ ఏరియా అలవెన్స్ పదిశాతం ఇవ్వాలి

పెద్దేముల్, సెప్టెంబర్ 28 : రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపా ధ్యాయ, కార్మికులకు రూరల్ ఏరియా అలవెన్స్ 10 శాతం ఇవ్వాలని, జిల్లాలో అన్ని మండలాలకు ఎంతమేలను కేటాయించినందున జీతభత్యాలు కూడా అప్పగించాలని టీఎస్‌యుటీఎఫ్ వికా రాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వెంకటరత్నం అన్నారు.శనివారం మండల పరిధిలోని గొట్ల పల్లి మోడల్ స్కూల్, అడికిచెర్ల, పాషాపూర్, జైరాంతండా, తట్టేపల్లి, బండమీదిపల్లి, ఇం దూరు, కందనెల్లి, గొట్లపల్లి,జనగాం, హన్మాపూర్,కేజీబీవీ మారేపల్లి,నాగులపల్లి తదితర పాఠ శాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూనియన్ సభ్యులతో కలిసి నిర్వహించారుకార్య క్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి.నర్సింహులు,మండల శాఖ అధ్యక్షుడు పాం డురంగం, సీనియర్ సభ్యులు సలీం, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రదర్శన

పెద్దేముల్, సెప్టెంబర్ 28 : గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా వార్డులవారీగా గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటరు తుది జాబితాను మండల పరిషత్ కార్యా లయంతోపాటు ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించినట్లు పెద్దేముల్ మండల ఎంపీడీవో జర్నప్ప, ఎంపీవో రతన్‌సింగ్ తెలిపారు.శనివారం మండల పరిషత్ కార్యాలయం లోని నోటీసుబోర్డులో వార్డులవారీగా గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటరు తుది జాబితాను ప్రదర్శించారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ మండలంలో మొత్తం 38 గ్రామ పంచాయతీలలో 308 వార్డులు ఉన్నాయన్నారు.మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 39,783 మంది ఉండగా అందులో స్త్రీలు 19,376 మంది, పురుషులు 20,407 మంది ఉన్నారని,మండల పరిషత్ కార్యాలయంతోపాటు ఆయా గ్రామ పంచాయతీలలో ప్రస్తుతం ఓటర్లను వార్డు వారీగా విభజించి ముసా యిదా ఓటర్ల తుది జాబితాను సిద్ధం చేసి ప్రదర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో రతన్ సింగ్,కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ గౌడ్, అటెండర్ రాఘవేందర్ ఉన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయ చైర్మన్‌గా

పట్లోళ్ల నవీన్‌చంద్రారెడ్డి

తాండూరు రూరల్, సెప్టెంబర్ 28: తాం డూరు మండలం, కొత్తాపూర్‌లో వెల సిన రేణుకాఎల్ల మ్మ ఆలయ కమిటీ నూత న చైర్మన్‌గా పట్లోళ్ల నవీన్ చంద్రారెడ్డి నియ మిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబరు 3వ తేదీన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సమ క్షంలో నూతన పాలక మండలి పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆలయ చైర్మన్‌గా పట్లోళ్ల నవీన్‌చంద్రారెడ్డి, సభ్యులుగా పెద్దింటి శాంతప్ప, జినుగుర్తి లాలయ్య, లాల్య నాయక్, బైండ్ల రాజు, ఈశ్వ రమ్మ, శ్రీని వాస్‌లను ఎంపిక చేశారు

రేపు సొసైటీ సమావేశం

పెద్దేముల్, సెప్టెంబర్ 28 : ఈ నెల 30 సోమవారం ఉదయం 11 గంటలకు రైతు సేవా సహకార సంఘ కార్యాలయ ఆవర ణలో పెద్దేముల్ సొసైటీ సంఘ సర్వ సభ్య సమావేశాన్ని చైర్మన్ ద్యావరి విష్ణువ ర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సీఈవో జి.మురళీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my clients M/s.Sahitya Housing Pvt. Ltd. have filed civil suit O.S. No. 3 of 2022 on the file of thelearned Addl. District Judge (FTC), Mahaboobnagar (which is re-numbered as OS No.618 of 2022 and transferred to the Court of VIII Addl. District & Sessions Judge, Ranga Reddy District), seeking cancellation of sale deeds and perpetual injunction against the defendants therein. The Hon'ble High Court, in the C.M.A. No. 349 of 2022 filed by my clients, was pleased to dispose of on 26/06/2024 observing that none of the parties before the trial court shall take any steps to render the suit infructuous until the trial court renders the decision in the suit.

Therefore, general public are hereby cautioned not to deal with the M/s.Vahini Estates who is one of the parties or any body claiming through or under them in terms of Layout named as Suvarna Sampada vide LP No.000287/ LO/PLG/HMDA/2019 in connection with the property in Survey No.753/part, 754/part, 755/part, 756/ part,758/part, 681/part, 692/part situated at Mekaguda Village, J.P.Dargah Road, Nandigama Mandal, R.R.District and Survey No.274/part, 275/part and 276/part situated at Veljeria Village-2, Farooqnagar Mandal, R.R.District, totally admeasuring Ac.24.22 guntas plus 3038 sq. yards.

M.V.S.PRASAD
V.V.POORNACHANDRA RAO
K.SUBBA RAO, ADVOCATES
9440326025
Hyderabad, Dt. 29-09-2024.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.
NT-332617

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జహెతన్య, గ్రీనిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

LOST
★నేను, సేకూరి అనూష, భర్త: లేట్ సేకూరి ఆంజనేయులు రెడ్డి, ఇంటి నెం. 1-28, కమ్మెట గ్రామం, చేవెళ్ల మండలం, రంగారెడ్డి జిల్లా, నా భర్త Sy.No. 196/E1లో ఉన్న ప్లాట్ 46 యజమాని. Sy.No. 196/E1 మొత్తం 150 చదరపు గజాలు ప్లాట్ నెం. 46 (తూర్పు భాగం-పశ్చిమ భాగం) శ్రీ సూర్య కాలనీ, పెద్దమంగళారం, మొయినాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లాలో ఉన్నది. ఆ పై ప్లాట్ యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 4948 ఆఫ్ 2018, తేది: 24-05-2018. కాగా, కమ్మెట నుండి చేవెళ్ల వైపు తేది: 20-08-2024 నాడు బైకుపై ప్రయాణిస్తున్నప్పుడు సాయంత్రం వేళలో ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. ఎవరికైనా దొరికినచో దయచేసి సంప్రదించండి: 9948537505.
NT-00000

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


4వ వర్ధంతి
మంచికి మారుపేరుగా
అందరి హృదయాలలో సుస్థిర
స్థానం సంపాదించిన మీరు
భౌతికముగా మానుండి
దూరమైన మీ జ్ఞాపకాలు మా
మదిలో సద